ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

వికారాబాద్ - మేడ్చల్

జిల్లాల వార్తలు

5

గురువారం 20 ఫిబ్రవరి 2025





సౌత్ సెంట్రల్ జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న మేడ్చల్ నేతలు

అండర్‌పాస్ పనులు త్వరగా పూర్తి చేయాలి

మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్లుగా కొనసాగుతున్న మేడ్చల్ పట్టణంలోని రైల్వే అండర్ పాస్ వంతెన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ బుధవారం పలువురు నేతలు సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. బుధవారం ఆయన మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కొడె మహేష్ ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. తీవ్ర జాప్యంతో 8 గ్రామాల ప్రజలు 10 కి.మీ వరకు తిరిగి పట్టణానికి చేరుకోవాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. పనులు వెంటనే పూర్తి చేసి రాకపోకలు సులువు చేయాలని కోరారు. దీంతో స్పందించిన జీఎం వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మెనూ ప్రకారం భోజనం అందించాలి

కులకచర్ల, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆర్డీవో వాసు చంద్ర అన్నారు. బండవెల్కిచర్ల గిరిజన బాలుర గురుకుల పాఠశాలను బుధవారం తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం స్టోర్ రూంను పరిశీలించారు. కాగా, చికెన్ పెట్టకూడదని ఆదేశాలు అందాయని ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డీటీ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శోభాయాత్రలో స్పీకర్ ప్రసాద్ కుమార్, నాయకులు

ఘనంగా శివాజీ శోభాయాత్ర

హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. ఆలంపల్లి హనుమాన్ దేవాలయం నుంచి పట్టణంలోని హనుమాన్ దేవాలయం వరకు పెద్ద ఎత్తున శోభాయాత్రను నిర్వహించారు. గంగారానికి చెందిన రాజుగౌడ్ శివాజీ విగ్రహాన్ని ప్రత్యేకంగా తెప్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ శోభాయాత్రలో ముఖ్య అతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై నివాళులర్పించారు.

ధారూరులో శివాజీ విగ్రహావిష్కరణ

ధారూరు, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఎబ్బనూర్‌లో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని బుధవారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ శివాజీ ఏ కులానికో, మతానికో, రాజకీయ పార్టీకో చెందిన వ్యక్తి కాదన్నారు. ఓ పార్టీ శివాజీని రాజకీయంగా వాడుకుంటూ యువతను తప్పుదారి పట్టిస్తుందన్నారు. కార్యక్రమంలో మాన్‌సింగ్, విజయబాస్కర్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, పి.రాములు, రాజేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సీల అభివృద్ధికి రూ.21,874 కోట్లు

వికారాబాద్, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ఎస్సీల అభివృద్ధి కోసం రూ.21,874 కోట్ల కేటాయించిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్రానికి భారీగా అప్పులు లేకపోతే ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు రూ.2,500 ఇచ్చేవారమన్నారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలోని ధర్మావిద్యాలయం పాఠశాల ఆవరణలో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 105 మంది మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలన సమర్థుడు కాబట్టి గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేశ్, నాయకులు సుధాకర్ రెడ్డి, కిషన్ నాయక్, రాజు, అధికారులు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

వ్యాధుల కట్టడే లక్ష్యం

నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఎన్‌సీడీ స్క్రీనింగ్

హైబీపీ, డయాబెటిక్, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులను కట్టడి చేసేందుకు నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి 30 ఏళ్లకు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్యారోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. నేటి నుంచి ప్రారంభమయ్యే వైద్య పరీక్షలు మార్చి 31వ తేదీ వరకు కొనసాగనున్నాయి. మారిన జీవన శైలి కారణంగానే చిన్న వయస్సులోనే ఈ వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ వ్యాధులను సమర్థవంతంగా కట్టడి చేసేందుకు నేషనల్ హెల్త్ మిషన్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. డయాబెటిక్, హైబీపీ, ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ వంటి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.



- మారిన ఆహారపు అలవాట్లు, తగ్గిన వ్యాయామం
- 30 ఏళ్లు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు
- ఇంటింటికీ వెళ్లనున్న వైద్య బృందాలు
- బీపీ, షుగర్, క్యాన్సర్ల నియంత్రణే లక్ష్యంగా ఎన్‌హెచ్‌ఎం కార్యక్రమం
- రోగులకు ఉచితంగా మందుల పంపిణీ
- మార్చి 31వ తేదీ వరకు కొనసాగనున్న పరీక్షలు

వికారాబాద్ జిల్లా సమాచారం

30 ఏళ్లు పైబడిన వారు	:5,02,319
హైబీపీ బాధితులు	:87,937
డయాబెటిక్ బాధితులు	:41,661
క్యాన్సర్ బాధితులు	:218

వికారాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మారిన జీవన విధానంతో యువత చిన్నతనంలోనే డయాబెటిక్, హైబీపీ తదితర వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే వ్యాధుల లక్షణాలు వ్యక్తమవుతున్నా.. హైబీపీ, డయాబెటిక్ పరీక్షలు నిర్వహించుకునేందుకు ముందుకు రావడం లేదు. నిర్ధారణ పరీక్షలు చేసుకోవడంతో నిర్లక్ష్య ధోరణి కారణంగా రోగాల బారిన పడ్డ విషయాన్ని గుర్తించలేకపోతున్నారు. ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి, తగిన వ్యాయామం లేకపోవడం వంటి కారణాలతో యవ్వనంలోనే పెద్దపెద్ద రోగాలను తెచ్చుకుంటున్నారు. 40 ఏళ్లు పైబడిన వారే కాకుండా అంతకంటే తక్కువ వయస్సు ఉన్నవారు కూడా బాధితులు ఉండడంతో 30 ఏళ్ల పైబడిన వారందరికీ అసంక్రమిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ నిర్ణయించింది.

ప్రైవేట్‌గా మందుల కొనుగోలు

జిల్లాలో 30 ఏళ్ల వయస్సు పైబడిన వారు 5,02,319 మంది ఉన్నారు. జిల్లాలో ఇది వరకు నిర్వహించిన నిర్ధారణ పరీక్షల్లో 87,937 మంది హైబీపీ, 41,661 మంది డయాబెటిక్, 218 మంది క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్నారు. 30 ఏళ్లకు పైబడిన వారిలో 17.50 శాతం హైబీపీ, 8.29 శాతం డయాబెటిక్‌తో బాధపడుతున్నట్లు గుర్తించారు. వీరిలో 40 శాతం హైబీపీ, 42 శాతం డయాబెటిక్ బాధితులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తుండగా, మిగతా వారు ప్రైవేట్‌గా కొనుగోలు చేసుకుని వాడుతున్నారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమం అమలు చేస్తున్నారు. జిల్లా ఆసుపత్రి, రెండు ఏరియా ఆసుపత్రులు, 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 154 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి. ప్రత్యేకంగా రెండు చోట్ల ఎన్‌సీడీ క్లినిక్‌లు కొనసాగుతున్నాయి. ఎన్‌సీడీ క్లినిక్‌లకు, పీహెచ్‌సీలకు వచ్చే హైబీపీ, డయాబెటిక్, క్యాన్సర్ బాధితులకు నెలకు సరిపడా మందులను ఒకేసారి అందజేస్తున్నారు. వ్యాధి ఏ స్థాయిలో

మిగతా 8వ పేజీలో...

‘కిక్’తో ట్రాఫిక్ ఇక్కట్లు!

- హైవేకు ఆనుకొని మద్యం దుకాణాలు
- పూటుగా తాగి రోడ్డుపై మందుబాబుల వీరంగం
- ట్రాఫిక్ సమస్యతో వాహనదారుల ఇబ్బందులు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



మేడ్చల్ జాతీయ రహదారి పక్కన ఉన్న వైన్‌షాపు

మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న మద్యం షాపులతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. సిట్టింగ్ రూమ్‌లలో తప్పతాగి కొందరు నేరుగా జాతీయ రహదారిపైకి వచ్చి హంగామా చేస్తున్నారు. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకుంటునప్పటికీ.. మందుబాబుల ఆగడాలను మాత్రం నియంత్రించలేక పోతున్నారు.

సిట్టింగ్ రూంలతో..

మేడ్చల్ పట్టణంలో చాలావరకు మద్యం దుకాణాలు జాతీయ రహదారికి ఆనుకొనే ఉన్నాయి. నిబంధనల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో రహదారులకు ఆనుకొని, గ్రామాల పరిధిలో 500 మీటర్ల దూరంలో ఉండాలి. వైన్‌షాపుల పక్కనే సిట్టింగ్ రూమ్‌లు ఏర్పాటు చేయడంతో ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకు మందుబాబులు మద్యం సేవించి రోడ్డుపైకి వచ్చి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్నారు. స్థానికులు పలుమార్లు అభ్యంతరం తెలిపినప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. స్థానిక మద్యం షాపుల వద్ద ఏర్పాటు చేసిన సిట్టింగ్ రూముల్లో తప్పతాగి కొందరు మద్యం కిక్కుతో

మిగతా 8వ పేజీలో...

ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం!

కొన్నిచోట్ల రహదారి పక్కన నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాపులు ఏర్పాటు చేసినప్పటికీ ఎక్సైజ్ అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. వైన్ షాపులతో పాటు సిట్టింగ్ రూమ్‌ల ఏర్పాటుకు అనుమతించడంతో ఈ తంటాలు తప్పడం లేదని కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారికి ఆనుకొని ఉన్న వైన్‌షాపుల్లో సిట్టింగ్ రూమ్‌ల అనుమతులు తొలగిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంతో పాటు మందుబాబుల బెడద తప్పుతుందని స్థానికులు చెబుతున్నారు.



చకచకా పనులు

- పరిగిలో రూ.15.5 కోట్లతో నీటి సరఫరా వ్యవస్థ
- కొనసాగుతున్న నాలుగు ట్యాంక్‌లు, పైప్‌లైన్ల నిర్మాణం

7

ప్రతీ ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలి

- డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి
- హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనలో ప్రత్యేక పూజలు

7



ముస్తాబైన ఎల్లమ్మ ఆలయం

నేటి నుంచి పోలెపల్లిలో జాతర

- ఐదు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు
- సిడె కార్యక్రమానికి హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు
- పెద్ద సంఖ్యలో హాజరుకానున్న భక్తజనం

నేటి నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలకు దుద్యాల మండలం పోలెపల్లిలోని ఎల్లమ్మ ఆలయం ముస్తాబైంది. 21వ తేదీన జరిగే సిడె కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు.

వివరాలు 7లో..



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఉమాహారతి

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి

వికారాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): బాలికలు అన్ని రంగాల్లో అబ్బాయిలను మించి రాణించాలని అసిస్టెంట్ కలెక్టర్(మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారిణి) ఉమాహారతి ఆకాంక్షించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ‘బేటీ బచావో బేటీ పడావో’ పథకం పదేళ్ల వేడుకలో భాగంగా వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని కేజీబీవీ పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను అబ్బాయిలతో సమానంగా చూడాలన్నారు. ప్రతీ విద్యార్థి దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారిని నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖోలో మొదటిస్థానంలో ధారూరు కేజీబీవీ విద్యార్థులు గెలుపొందారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళా సాధికారత బృందం పాల్గొన్నారు.

నేటి నుంచి కబడ్డీ పోటీలు



కరపత్రాన్ని విడుదల చేస్తున్న పరశురాంనాయక్, తదితరులు

- 33 జిల్లాల నుంచి పాల్గొననున్న జట్లు
- కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పరశురాం

వికారాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): 34వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు నేటి నుంచి 23వ తేదీ వరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పరశురాం నాయక్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక గౌలికర్ ఫంక్షన్ హాల్‌లో కరపత్రాన్ని విడుదల చేసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ క్రీడలను గౌలికర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని 33 జిల్లాల నుంచి బాలబాలికల జట్లు పాల్గొంటాయని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ హాజరవుతారని, డీసీసీ డైరెక్టర్ కిషన్ నాయక్, స్థాని నాయకులు సత్యనారాయణ చిగుళ్లపల్లి మంజుల రమేష్, రత్నారెడ్డి, హాజరవుతారన్నారు. నాలుగు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. కబడ్డీ ఆట ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ధృడంగా మారుతారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్, వినోద్‌కుమార్ వెంకట్‌రెడ్డి, నరేందర్ నాయక్, నరసింహా నాయక్, రఘు, సద్దాం, కలీమోద్దీన్ పాల్గొన్నారు.



రాంపూర్ శివారులో ఎర్రమట్టి తవ్వకాలు (ఫైల్)

కరుగుతున్న గుట్టలు

- అక్రమంగా తవ్వుతున్న మట్టి మాఫియా
- వందలాది టిప్పర్లతో తరలింపు

తాండూరు, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): తాండూరు - హైదరాబాద్ రోడ్డు మార్గంలోని ఖాంజాపూర్ వద్ద, బషీరాబాద్ మండలం ఇందర్‌చేడ్‌లో అడ్డూ అదుపు లేకుండా ఎర్రమట్టి, మొర్రం తవ్వకాలు సాగుతున్నాయి. మట్టి గుట్టలను అక్రమంగా తవ్వేస్తున్నారు. వందలాది టిప్పర్లతో రాత్రి, పగలు తేడా లేకుండా పెద్ద ఎత్తున తరలిస్తున్న విషయాన్ని స్థానికంగా పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని దుస్థితి. గతంలో ఖాంజాపూర్ వద్ద పట్టుబడిన మట్టి టిప్పర్‌లను యాలాల పోలీసులు పట్టుకొని నామమాత్రం కేసులు పెట్టి వదిలేశారు. మట్టి అక్రమ తవ్వకాలపై చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశాలు ఇచ్చినప్పటికీ చర్యలు మాత్రం శూన్యం. మట్టి తవ్వకాలను ఆపేందుకు వెళ్లిన యువకులను మట్టి మాఫియా బెదిరింపులకు గురి చేస్తోంది. ఈ మాఫియా పట్టపగలే భారీ యంత్రాలతో మట్టిని తవ్వుతున్నారు. కొన్నేళ్లుగా ఖాంజాపూర్ వద్ద పెద్ద ఎత్తున ఉండే మట్టి గుట్టను ఇప్పటికే నామరూపాలు లేకుండా తవ్వేశారు. ఈ దందాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు పట్టించుకున్న పాపానపోవడం లేదు. తవ్విన మట్టిని వెంచర్లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే బషీరాబాద్ మండలంలో ఇందర్‌చేడ్ మార్గం వద్ద ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. తహసీల్దార్ చర్యలు చేపట్టినప్పటికీ తవ్వకాలు ఆపడం లేదు. బషీరాబాద్‌లో ఇప్పటికే ఎక్స్‌కవేటర్, ఎర్రమట్టి తరలిస్తున్న ట్రాక్టర్‌లు సీజ్ చేసినా పరిస్థితి మారడం లేదు.

సక్రమంగా అందని రైతు భరోసా

ధారూరు, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం కింద ఇస్తున్న రైతుభరోసా డబ్బు కొందరు రైతుల ఖాతాల్లో జమకావడం లేదు. అలాగే కొందరికి ఉన్నదానికంటే తక్కువ విస్తీర్ణానికి డబ్బులు పడుతున్నాయి. డబ్బులు పడనివారు, తక్కువ డబ్బులు వచ్చిన రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. ధారూరు, కేరెల్లి, దోర్నాల్, నాగారం, నాగసమందర్ తదితర గ్రామాల్లో రైతుభరోసా సక్రమంగా పడలేదని చెబుతున్నారు. నాగమందర్ రైతు బాలప్పకు 1ఎకరం 15గుంటల భూమికి రూ.750 మాత్రమే జమైంది. వాస్తవానికి ఈ రైతుకు రూ.7,500 జమ కావాలి. ఇలా చాలా మంది రైతులకు రైతు భరోసా సరిగ్గా రావడం లేదు. గతంలో రైతుబంధు డబ్బులు సరిగ్గానే వచ్చేవని, ఇప్పుడేమైందో అర్థం కావటంలేదని రైతులు వాపోతున్నారు. డబ్బులు రాని వారికి పోర్టల్‌లో టు బి ప్రాసెస్డ్ అని, కొందరికి సబ్మిటెడ్ ఇన్‌బిల్స్ అని స్టేటస్ చూపిస్తోందని చెబుతున్నారు. సమస్యను అధికారులు పరిష్కరించాలని కోరుతున్నారు. దీనిపై మండల వ్యవసాయ అధికారి సూర్యప్రకాశ్ స్పందిస్తూ..డీబీటీ స్టేటస్‌లో టు బి ప్రాసెస్డ్, సబ్మిటెడ్ బిల్స్ అని ఉంటే పూర్తివిస్తీర్ణానికి డబ్బులు వస్తాయని, ధరణి, రికార్డుల్లో సమస్యలున్న వారు రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు.

క్రీడల్లో గెలుపోటములను సమానంగా భావించాలి


కొందుర్గు కబడ్డీ క్రీడాకారులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చౌదరిగూడ, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): ఆటలో క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా భావించి క్రీడాస్ఫూర్తితో మెలగాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొందుర్గులో శివాజీ జయంతిని పురస్కరించుకొని శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కబడ్డీ ప్రాచీన ఆట అని, పోటీలను ప్రారంభించడం సంతోషమని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాములుగౌడ్, నరేందర్, పురుషోత్తంరెడ్డి, కావలి యాదయ్య, కృష్ణ, శివాజీ యూత్ అధ్యక్షుడు యాదగిరి, నరేందర్, మధు, లింగం క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. కొందుర్గులోని ఎస్సీ గురుకుల పాఠశాలను షాద్‌నగర్ ఎమ్మెల్యే తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజన వసతిని కల్పిస్తోందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, సమాజానికి పేరు తీసుకురావాలన్నారు. ఎమ్మెల్యే వెంట స్కూల్ ప్రత్యేకాధికారి కుర్షీద్, జీబీ కృష్ణ ఉన్నారు.

గడువు ముగిసినా చర్యలేవి?


పన్ను బకాయి ఉన్న సన్సార్ హోటల్

తాండూరు, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): 24గంటల్లో ఆస్తిపన్ను చెల్లించాలని మున్సిపల్ అధికారులు హెచ్చరించి గడువుదాటినా బకాయిలు చెల్లించలేదు. పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ పక్కనున్న సన్సార్ హోటల్ అండ్ రెస్టారెంట్ పన్ను బకాయి మంగళవారం(ఈ నెల 18న) కల్లా చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. గడువు దాటినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. రూ.11లక్షల పన్ను బకాయిలపై చర్యలు తీసుకుంటారా? లేదా అనే అంశంపై పట్టణంలో చర్చ జరుగుతోంది. హోటల్ నిర్వాహకులను మున్సిపల్ అధికారులు మొదట హెచ్చరించి చర్యలెందుకు తీసుకోవడం లేదని అంటున్నారు.

సర్వేచేసిన టీచర్లకు అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

● ఎంపీడీవోకు యూటీఎఫ్ మండల నాయకుల వినతి

కందుకూరు, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలో ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వే చేసిన ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లను ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవి, జె.బుగ్గరాములు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సరితకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రభుత్వం చేసిన సర్వేలో జనరల్ హాలిడేస్‌లలో కూడా పనిచేసినందుకు ప్రభుత్వం సీసీఎల్‌లను మంజూరు చేసిందన్నారు. సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు లీవులను పొందేందుకు ఎంపీడీవో అటెండెన్స్ సర్టిఫికెట్లను ఇవ్వాల్సి ఉందన్నారు. తాము చేసిన వినతికి ఎంపీడీవో సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సర్టిఫికెట్లు జారీ చేస్తామని ఆమె హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ 2025 డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బి.బక్యానాయక్, వి.మహేష్, బి.జైపాల్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీడీవో సరితకు వినతి పత్రం ఇస్తున్న టీఎస్ యూటీఎఫ్ నేతలు

రేపే బ్రహ్మాండమైన విడుదల



టికెట్ ధర కేవలం రూ. 150/- మాత్రమే

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.15

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తారకరామ 70 - కాచిగూడ 11.15,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి 70 - నాచారం 11.00,6.00
జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,6.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

టికెట్ ధర కేవలం రూ.250/- మాత్రమే
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.45,8.30 తమిళ్: 5.45pm
పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,1.50,8.00,10.30
పీవీఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,2.10,5.10,8.10,11.00 తమిళ్: 4.25pm
పీవీఆర్ ఆర్.కె. - బంజారాహిల్స్
ఐనాక్స్ అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.15,2.00,8.00,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,4.50,10.30 తమిళ్: 7.40pm
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 11.00,1.50,4.40,10.30 తమిళ్: 7.30pm
మంత్రామాల్ - అత్తాపూర్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.30,7.30,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,4.30,7.30,10.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.30,7.30,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 10.45,7.30 తమిళ్: 4.30pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్

ASIAN SURESH ENTERTAINMENT LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.25am
పీవీఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.55am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30am
మూవీటైమ్ - అమీర్‌పేట్ 11.00am
పీవీఆర్ ఏషియన్ సినిమాస్ - వరంగల్ 11.35am
పీవీఆర్ వేణు మాల్ - నిజామాబాద్ 11.30am
పీవీఆర్ సినిమాస్ - ఆర్మూర్ 11.40am
GANESH BHARI

రేపే బ్రహ్మాండమైన విడుదల
సింగిల్ స్క్రీన్ : 99/-, మల్టీప్లెక్స్ : 149/-



శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్
పుష్ప 70 - కాటేదాన్ 2.15,9.15
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,6.00
శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

(టికెట్ ధర రూ.350/- 295/-)
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.30pm
(టికెట్ ధర రూ.250/- 200/-)
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.35pm

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల
ADVANCE BOOKING OPENS



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES విమల్ 70ఎంఎం - బాలానగర్
64 channel Dolby AtmosEnjoy 4k Laser Projection Centrally Air Conditioned

MYTHRI THEATRES మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
MYTHRI THEATRES జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
పీవీఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి
పీవీఆర్ ఆర్.కె. - బంజారాహిల్స్
పీవీఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
పీవీఆర్ గలేరియా - పంజాగుట్ట
పీవీఆర్ బికాస్ - హైటెక్‌సిటీ
పీవీఆర్ పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పీవీఆర్ పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
పీవీఆర్ ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి
పీవీఆర్ అట్రియమ్ - గచ్చిబౌలి
పీవీఆర్ ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజిగిరి
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

సాయిపూజ 70 - సూరారం
SVC శివశక్తి 70 - కాప్రా
శ్రీరాములు 70 - మూసాపేట్
తాళ్లూరి 70 - ఇసిఐఎల్
రామకృష్ణ 70 - అబిడ్స్
సంపూర్ణ 70 - వనస్థలిపురం
సాయిరంగ 70 - మియాపూర్
BR హైటెక్ 70 - మాధాపూర్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్
శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్
వైజయంతి 70 - నాచారం
విజేత 70 - బోరబండ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల




సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.25pm
పీవీఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.10pm
పీవీఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 5.25pm
పీవీఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ 7.55pm
పీవీఆర్ పివిఆర్ - ముసారాంబాగ్ 5.20pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 8.15pm
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 12.00pm
మంత్రామాల్ - అత్తాపూర్ 5.00pm
టిఎస్ఆర్ - కొంపల్లి 11.00pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.30pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.30pm
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25pm
సినిమాస్ - బాలానగర్ 5.00pm
సినిమాస్ - చందానగర్ 5.00pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,4.30
మూవీటైమ్ - అమీర్‌పేట్ 2.30pm
టివోలి - సికింద్రాబాద్ 10.40pm
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.25pm

పీవీఆర్ ఎస్‌2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
ABR సినిమాస్ - కరీంనగర్
గీతా - నిజామాబాద్
పీవీఆర్ వేణుమాల్ - నిజామాబాద్
GHR కాంప్లెక్స్ - కోదాడ
పీవీఆర్ సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
Cnn గెలాక్సీ - ఖమ్మం
వెంకటేశ్వర - గద్వాల్
విట్రోస్ - మిర్యాలగూడ
వెంకటేశ్వర - బాన్సువాడ
వెంకటేశ్వర - కోదాడ
అంబిరెడ్డి - చౌటుప్పల్
భవాని 70 - కాజీపేట
తిరుమల - ములుగు
తార్ 70 - పాల్వంచ
వెంకటేశ్వర - వనపర్తి
తిరుమల 70 - గజ్వేల్
మీరజ్ - రాయచూర్

DEEPA ARTS

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్
శ్రీలక్ష్మి 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
సంపూర్ణ 70 - వనస్థలిపురం
విమల్ - బాలానగర్
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
BR హైటెక్ - మాదాపూర్
రంగ 70ఎంఎం - జీడిమెట్ల
సంగీత - ఆర్.సి.పురం
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
తాళ్లూరి 70 - ఇసిఐఎల్
వైజయంతి 70 - నాచారం
శివశక్తి 70 - కాప్రా
శ్రీదేవి 70 - చిలకలగూడ
సాయిరంగ 70 - మియాపూర్
జగదాంబ 70 - ఘట్‌కేసర్
వర్తకి 70 ఎ/సి - అల్వాల్
సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్
పుష్ప 70ఎంఎం - కాటేదాన్
ముకుంద్ 70 - మేడ్చల్
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శెట్టి సినిమాస్ - నారపల్లి

GEETHA FILM DISTRIBUTORS

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.30,2.30,5.00,10.30
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.20,1.00,4.05,7.10,10.25
పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.40,4.30,7.40,10.20
పీవీఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40,2.20,5.10,8.10,11.00
పీవీఆర్ ఆర్.కె. - బంజారాహిల్స్ 10.35,4.20,10.30
పీవీఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.30,2.20,5.10,8.00,10.50
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.10,2.00,4.40,7.30,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,1.50,5.00,7.50,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,7.50,10.45
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 11.00,1.50,7.40,11.15
మంత్రామాల్ - అత్తాపూర్ 11.30,2.20,5.10,8.00,10.50
సుధా - శాలిబండ
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.20,2.10,8.00,10.50
సినిమాస్ - బాలానగర్ 11.20,2.10,8.00,10.50
సినిమాస్ - చందానగర్ 11.20,2.10,8.00,10.50
సినీటౌన్ - మియాపూర్ 2.10,4.30,7.40
రాఘవేంద్ర - మల్కాజిగిరి 2.10,4.30,7.40
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి

GEETHA FILM DISTRIBUTORS



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 11.15,6.15

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.30,10.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.10,8.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.30,4.25
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00,7.50
ఎం.పి మాల్ - కాచిగూడ 4.15pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40,4.40,7.40
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.50,7.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.20,10.40
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 1.05pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm
సినీటౌన్ - మియాపూర్ 1.30pm
రాఘవేంద్ర - మల్కాజిగిరి 1.30pm
మూవీటైమ్ - అమీర్‌పేట్ 1.30pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 5.00pm
స్కైమాల్ - సనత్‌నగర్ 1.00pm
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 5.15pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.35pm
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 2.40pm
మంత్రామాల్ - అత్తాపూర్ 1.10,8.10
సుధా - శాలిబండ 5.00pm

GEETHA FILM DISTRIBUTORS

విజయవంతమైన 6వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm | తాళ్లూరి - ఇసిఐఎల్ 2.15,9.15

ప్రగతిని అడ్డుకోవడమే కేటీఆర్ పని


విలేకరులతో మాట్లాడుతున్న క్యామ రాజేశ్

కడ్తాల్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటుంటే ఓర్వలేని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతుల పేరుతో దొంగ దీక్షలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించడం, ప్రగతిని అడ్డుకోవడమే కేటీఆర్ దినచర్యగా మారిందని మండిపడ్డారు. కడ్తాలలో బుధవారం విలేకరుల సమావేశంలో రాజేశ్ మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులను అన్ని విధాలా మోసగించారని ఆరోపించారు. రుణమాఫీ చేస్తామని నాలుగు విడుతల్లో కొద్దిమందికే చేసినా అదీ మిత్తిలకే సరిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసిందని తెలిపారు. రైతుబంధును అనర్హులకు, పడావు భూములకు ఇచ్చి ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఆరోపించారు. సీఎంను విమర్శించడం మానకుంటే కేటీఆర్‌కు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, మండల అధ్యక్షుడు బోసు రవి, పట్టణ అధ్యక్షుడు భానుకిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, సాయిగౌడ్, నరేశ్, ఆకాశ్‌గౌడ్, రమేశ్‌నాయక్, మహేశ్, తులసీరామ్, శ్రీకాంత్‌రెడ్డి, రమేశ్, రామకృష్ణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి


తలకొండపల్లిలో సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వారిని ప్రజలు ఉపేక్షించబోరని అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్, అంతారం, వెల్జాలలో బుధవారం ఎమ్మెల్యే పర్యటించారు. సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం కసిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలు, తండాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. సీఆర్ఆర్ గ్రాంట్ కింద నియోజకవర్గానికి రూ.11.5కోట్లు మంజూరయ్యాయని.. ఆ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లోని దళితవాడల్లో సీసీరోడ్లు, అంతర్గత మురుగు కాల్వలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ రాజ్ రహదారులను వేగవంతంగా అభివృద్ధి చేసి రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం హ్యామ్ తొలి పైలెట్ ప్రాజెక్ట్ కింద కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఎంపిక చేసినట్లు నారాయణరెడ్డి తెలిపారు. ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగార్జున, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మిట్టపల్లి అంజయ్య, డాక్టర్ శ్రీనివాస్, అజీం, వెంకట్ రెడ్డి, శ్యామ్‌సుందర్ రెడ్డి, జిల్లా నాయకుడు కాసు శ్రీనివాస్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, రవీందర్, మోహన్‌రెడ్డి, శ్రీనివాసమూర్తి, రమేశ్, ఆరిఫ్, జనార్దన్, యాదయ్య, యాదగిరి, పాండు పాల్గొన్నారు.

అనంత పద్మనాభస్వామి ఆలయ వార్షికోత్సవం

చేవెళ్ల, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): దేవరంపల్లిలో గల అనంత పద్మనాభ స్వామి ఆలయం వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే యాదయ్య ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీజేపీ అధ్యక్షుడు అనంతరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, బీజేపీ యువ నాయకులు డాక్టర్ మాల్గారి వైభవ్ రెడ్డి, దేవరంపల్లి గ్రామం మాజీ సర్పంచ్ నరహరిరెడ్డి, నాయకులు ఉన్నారు.

కనుల పండువగా శివ పడిపూజ


షాబాద్: సంకేపల్లిగూడలో పూజలు

షాబాద్: స్వామియే శరణం శివ స్వామి అంటూ సంకేపల్లిగూడ మార్మోగింది. షాబాద్ మండలం సంకేపల్లిగూడలో బుధవారం శివ స్వాముల పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, గ్రామస్తులు నర్సింహారెడ్డి, సాయికృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, లింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్‌లో మార్మోగిన శివనామస్మరణ

పెద్దేముల్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బుధవారం శివనామస్మరణ మారుమోగింది. శంభులింగేశ్వరస్వామి ఆలయం వద్ద శివస్వాములు పడిపూజ నిర్వహించారు. శివమాల ధారణ చేసిన శివస్వాములు 41రోజుల పాటు శివదీక్ష చేశారు. వారు శ్రీశైలం బయలు దేరేందుకు ఇరుముడులు కట్టుకున్నారు. శివస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజకు హాజరైన వారికి టీపీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్ అన్నదాన వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, నరేష్‌రెడ్డి, డీవై.నర్సింహులు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివస్వాముల పడిపూజ

కడ్తాల్: కర్కల్ పహాడ్‌లో శివస్వాముల పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శివస్వాములు, భక్తులు పూజలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిపూజ కొనసాగింది. భక్తుల శివగీతాలాపనలు, భజనలు అందరినీ అలరించాయి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మాజీ సర్పంచ్ నాగమణి వెంకోబా, మార్కెట్ డైరెక్టర్లు మిట్టపల్లి అంజయ్య, నరేశ్ నాయక్, నాయకులు వీరయ్య, శ్రీను, రమేశ్, విష్ణు, పురుషోత్తం, జలాలుద్దీన్, అశోక్, స్కైలాబ్, శివస్వాములు మల్లేపల్లి శేఖర్, శ్రీను, అర్జున్, పట్నం కృష్ణయ్య, అశోక్, శివారాజ్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి


పరిగిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

తాండూరు, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకంగా ఉందని, ఈ బడ్జెట్‌లో సవరించాలని సీపీఎం డిమాండ్ చేసింది. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో తాండూరులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస్, యు.బుగ్గప్ప మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక వసతులను కేటాయింపులు తగ్గించి, సంపన్నులకు రాయితీలు పెంచిందని విమర్శించారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్‌కు అప్పగించే ఆలోచనను విరమించుకోవాలని, ఉపాధి హామీ పథకానికి 50శాతం నిధులు పెంచి, పట్టణాలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతానికి సబ్సిడీ పెంచాలని, మహిళా శిశు సంక్షేమం నిధులు కేటాయించి స్కీమ్ వర్కర్లకు గౌరవ వేతనంలో కేంద్రం వాటా పెంచాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మహిబూబ్, రాజు, లాలప్ప, బాలస్వామి, శేఖర్ పాల్గొన్నారు.

'కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్'

పరిగి: కార్పొరేట్ల అనుకూల విధానాలను అనుసరించే విధంగా ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌ను సవరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటయ్య డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో పరిగిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ శక్తులైన పెట్టుబడిదారులపై విధించే పన్నును 22 నుంచి 15 శాతానికి తగ్గించి పేద, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించేవాటిపై 200 శాతం పెంచిందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎండీ హబీబ్, సత్తయ్య, మహిపాల్‌రెడ్డి, రఘురాం, శేఖర్, మొగులమంచ చెన్నారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబయిన ఎల్లమ్మ ఆలయం

- నేటి నుంచి పోలెపల్లిలో జాతర
- మినీ మేడారాన్ని తలపించేలా ఉత్సవం
- ఐదు రోజులపాటు నిర్వహణ
- 21న సిడె కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం రేవంత్‌రెడ్డి


పోలెపల్లి ఎల్లమ్మ ఆలయం


ఎల్లమ్మ దేవత మూల విరాట్టు

దుద్యాల, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): దుద్యాల మండలం పోలెపల్లిలో ఎల్లమ్మ జాతర ఈ నెల 20(నేటి) నుంచి ప్రారంభం కానుంది. యేటా ఎల్లమ్మ జాతరకు హైదరాబాద్, ముంబాయి, పుణె, షోలాపూర్, భీవండి తదితర దూర ప్రాంతాల భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. నేటి నుంచి ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నాయి. 400ఏళ్ల క్రితం ఓ రైతు తన పొలంలో ఈ ఆలయాన్ని నిర్మించాడని చెబుకుంటారు. అయితే ఆలయాన్ని నిర్మించింది దాదాపురం దొరలని, కాదు ముజాయిత్‌పూర్ దొరలని పోలెపల్లి పూర్వీకులు చెబుతున్నారు. అప్పటి నుంచి ఎల్లమ్మ నిత్య పూజలందుకుంటోంది. 1973లో ఈ ఆలయం ఎండోమెంట్ శాఖలో విలీనమైంది. ఎల్లమ్మకు పోలెలు(భక్షాలు) అంటే ఇష్టం. భక్తులు పోలెలు నైవేద్యంగా సమర్పిస్తారు. అందుకే ఈ గ్రామానికి పోలెపల్లి అని పేరు వచ్చిందని గ్రామస్థులు చెబుతారు. ఎల్లమ్మకు కల్లుసాక పోస్తారు. ఉపవాస దీక్షలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు. జాతరలో ప్రధాన ఘట్టం సిడె. దీనిని తిలకించేందుకు తరలివస్తారు. షోలాపూర్ వాసుల పూజలు ఆకర్షణగా నిలుస్తాయి.

● ఉత్సవాల్లో జరిగే కార్యక్రమాలివే..

ఉత్సవాల మొదటి రోజు ఈ నెల 20న(గురువారం) వేంచేపు కార్యక్రమం, అమ్మవారి పల్లకి సేవ, ప్రభోత్సవం, 21న జాతర, సాయంత్రం సిడె లాగే కార్యక్రమం, 22న రథారోహణం, 23న ప్రత్యేక పూజలు, 24న రాత్రి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ చైర్మన్ జయరాములు, ఈవో రాజేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సిడె ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. వివిధ రాష్ట్రాల భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. మహిళలు బోనాలతో కోడి పుంజులు, పొట్టేళ్లతో, డప్పుల దరువుల మధ్య ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. మినీ మేడారంగా పిలవబడే ఎల్లమ్మ జాతర సిడె కార్యక్రమానికి లక్షకు పైగా భక్తులు హాజరవుతారు. సిడె రథాన్ని రూ.6.5లక్షలతో పోలెపల్లికి చెందిన వెంకటేశ్ తయారు చేయించారు. అలాగే నూతన రథాన్ని దాతల సహకారంతో చేయించారు.

● 21న జాతరకు సీఎం రేవంత్‌రెడ్డి

పోలెపల్లి జాతర ప్రధాన ఘట్టం ఈ నెల 21న జరిగే సిడె కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు చేశాం



ఎల్లమ్మ జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. 21న ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం సిడె కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. సిడెలో లక్షకుపైగా భక్తులు పాల్గొనే అవకాశం ఉంది.

- జయరాములు, ఆలయ కమిటీ చైర్మన్

సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ శివారులో హెలిప్యాడ్ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

పోలెపల్లి ఎల్లమ్మ దర్శనంతోనే రేవంత్‌రెడ్డి ప్రచారం ప్రారంభం

కొడంగల్: పోలెపల్లి ఎల్లమ్మ దర్శనానికి ఈ నెల 21న సీఎం రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి అధికారులతో పర్యవేక్షిస్తున్నారు. ఫార్మా కారిడార్ భూ సేకరణలో భాగంగా పోలెపల్లి, హకీంపేట్, లగచర్ల భూ బాధితులు కొన్ని రోజుల క్రితం కలెక్టర్, ఇతర అధికారులపై దాడికి పాల్పడిన నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి మొదటి సారి సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని పోలెపల్లి జాతరలో ప్రధాన ఘట్టం సిడె కార్యక్రమానికి హాజరు కానున్నారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా టీడీపీ తరఫున ప్రచార కార్యక్రమం సందర్భంగా పోలెపల్లి నుంచే ప్రారంభించారు. అదే తరహాలో 2014, 2018, 2024 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోలెపల్లి ఎల్లమ్మ దర్శనంతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డి పోలెపల్లి ఎల్లమ్మ ఆశీస్సులతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం, మూడో సారి 2024లో ఎమ్మెల్యేగా గెల్చి సీఎంగా బాధ్యతలు చేపట్టారు.


జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు

● సీఎం పర్యటనకు ఏర్పాట్లు

కొడంగల్/దుద్యాల: మినీ మేడారంగా కొనసాగే జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపడతారు. 21న జరిగే సిడె కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి రానుండటంతో ఏర్పాట్లనుఅధికారులు ముమ్మరం చేశారు. కలెక్టర్ ప్రతీక్‌జైన్, తాండూరు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ఎస్పీ నారాయణరెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్, జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. బుధవారం తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డీఎల్‌పీవో శంకర్‌నాయక్‌తో కలిసి పోలెపల్లిలో పర్యటించారు. శానిటేషన్, పార్కింగ్, తాగునీటి సరఫరా, విద్యుత్ దీపాలు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్ కుమార్, తహసీల్దార్ కిషన్ నాయక్, ఆలయ ఈవో రాజేందర్‌రెడ్డి, చైర్మన్ జయరాములు, పంచాయతీ కార్యదర్శులు రాధిక, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రాక నేపథ్యంలో ఎక్సైజ్ దాడులు

కొడంగల్: పోలెపల్లి జాతరకు సీఎం పర్యటన నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రంగారెడ్డి ఆదేశాల మేరకు తండాల్లో దాడులు నిర్వహించారు. బుధవారం బొంరాస్‌పేట్ మండలంలోని పాలబాయి, మేడిచెట్టు, బోడబండ, బాపల్లి తండాల్లో సారా బట్టీలపై సీఐ వెంకటేశ్ పోలీసు సిబ్బందితో దాడులు నిర్వహించారు. దాడుల్లో నలుగురిపై కేసులు నమోదు చేసి 160 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్ మాట్లాడుతూ నాటుసారా తయారు చేసినా, తయారీకి ఉపయోగించే సామగ్రి కలిగి ఉన్నా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిగి, కొడంగల్ ఎక్సైజ్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలి : ఎంపీ అరుణ


ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ, తదితరులు

చౌదరిగూడ, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): ప్రతీ మనిషి ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. బుధవారం కొందుర్గులోని ఉమామహేశ్వర అభయాంజనేయ స్వామి ఆలయంలో కొనసాగుతున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. దైనందిన జీవితంలో ప్రజలు ఒత్తిడికి గురికాకుండా ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, సమాజానికి మేలు జరిగే విధంగా పూజాధికాలు, యజ్ఞయాగాలు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు బాబయ్య, మనోహర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మోహన్‌సింగ్, శ్రీనివాస్, సుధాకర్, ప్రభు లింగంపటేల్, అంజయ్య, చంద్రశేఖర్, అశోక్, మాజీ వైస్ఎంపీపీ రాజేష్‌పటేల్, సుధాకర్‌రావు, కురుమయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన డీసీపీ

యాచారం, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి):మండలంలోని కుర్మిద్ద తండా వద్ద హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్‌ను నిర్మించే స్థలాన్ని బుధవారం మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ భవననిర్మాణం పూర్తయితే అన్ని ప్రాంతాలకు అనువుగా ఉంటుందా? అని ఏసీపీ కేపీవీ.రాజును అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణం చేపడితే బాగుంటుందని చెప్పారు. భవనం నిర్మించే సమయంలో నీటి వసతి ఉంటుందా? అని ఆరా తీశారు. అలాగే డీసీపీ ఫ్యూచర్‌సిటీ, స్కిల్ యూనివర్సిటీల స్థలాలను సైతం పరిశీలించారు. కేటాయించిన స్థలాల్లో పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. ఆమె వెంట సీఐ కృష్ణంరాజు, ఎస్సై తేజంరెడ్డి తదితరులు ఉన్నారు.


పోలీస్ స్టేషన్ నిర్మించే స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న డీసీపీ సునీతారెడ్డి

ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలి


నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి) ఫీజు చెల్లించాలని పాఠశాల యాజమాన్యం పెట్టిన వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల మేడ్చల్‌లోని ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు చెల్లించాలని యాజమాన్యం వేధించిందంటూ విద్యార్థిని అఖిల ఆత్మహత్య చేసుకుంది. పాఠశాల యాజమాన్యం వారితో చర్చలు జరపటానికి బీజేపీ నాయకులు బుధవారం పాఠశాలకు వెళ్లారు. యాజమాన్యం చర్చలకు రాకపోవడంతో బీజేపీ నాయకులు తరగతులను బహిష్కరించి విద్యార్థులను ఇళ్లకు పంపారు. పాఠశాల వద్ద నిరసన చేపట్టారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేస్తామని తమ నాయకులకు కబురు పంపి రాకపోవడం సరికాదన్నారు. పట్టణ అధ్యక్షురాలు శైలజ మాట్లాడుతూ... పాఠశాల యాజమాన్యం తనతప్పును కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, ప్రేమ్‌దాస్, శ్రీనివాస్‌గౌడ్, వంశీవిజయ్, వంశీధర్‌రెడ్డి, రాగం అర్జున్ అవినాశ్ చారి, గౌళీకర్ మహేష్, విష్ణుగౌడ్, రథన్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలి : ఎమ్మెల్యే


ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ

పూడూరు, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని సోమన్‌గుర్తి గ్రామం హనుమాన్ ఆలయంలో జరుగుతున్న నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఆంజనేయస్వామి చిత్రపటం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

పరిగి: పరిగి పట్టణంలో గల అనంతరెడ్డినగర్‌లోని శ్రీ భ్రమరాంభమల్లికార్జునస్వామి ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజును పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఎమ్మెల్యేతోపాటు, నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో నాయకులు బి.పరశురాంరెడ్డి, అనెం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చకచకా పనులు

- పరిగిలో రూ.15.5కోట్లతో నీటి సరఫరా వ్యవస్థ
- నాలుగు ట్యాంక్‌లు, పైప్‌లైన్ల నిర్మాణం


పరిగిలోని తిరుమల వెంచర్‌లో ట్యాంక్ నిర్మాణం కోసం తీసిన మట్టి

పరిగి, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): పరిగి మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి సమస్య పరిష్కారానికి మోక్షం లభిస్తోంది. ఈ పనులకు కేంద్రప్రభుత్వం అమృత్-2 కింద పరిగికి రూ.15.5కోట్లు మంజూరు చేసింది. గత నవంబరు 25న ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. టెండర్ పూర్తయి పనులు ప్రారంభమయ్యాయి. నీటి సరఫరాకు సంబంధించి పనులు పనులు చకచకా జరుగుతున్నాయి. కొత్తగా వేయనున్న పైపులు వచ్చాయి. ట్యాంక్‌ల నిర్మాణ పనులు, పైపులైన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కొత్తగా నాలుగు వాటర్ ట్యాంక్‌లు నిర్మిస్తారు. 16.5లక్షల లీటర్ల సామర్థ్యం గల నాలుగుట్యాంక్‌ల పనులు ప్రారంభమయ్యాయి. తిరుమల వెంచర్‌లో ఐదు లక్షల లీటర్లు, 2.5లక్షల లీటర్లు,వేంకటేశ్వరకాలనీలో 4లక్షల లీటర్లు, తహసీల్దార్ ఆఫీసు వద్ద ఐదు లక్షల లీటర్ల సామర్థ్యంతో ట్యాంక్‌లను నిర్మిస్తున్నారు. జాఫర్‌పల్లి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుంచి నీరు తరలిస్తారు. పరిగి మున్సిపాలిటీలో 30.759కి.మీ పొడవున పైపులైన్లు వేస్తారు. 350 ఎంఎం, 300ఎంఎం, 250ఎంఎం, 200ఎంఎం, 110ఎంఎం పైపులను వినియోగిస్తున్నారు. మెయిన్ గ్రావిటీ పైపులైన్లు 7.053కి.మీ కాలనీలకు సరఫరాకు 12.81కి.మీ, ఇళ్ల నల్లా కనెక్షన్‌కు 10.896కి.మీ పొడవైన పైప్‌లైన్ వేస్తారు. ప్రస్తుతం మునిసిపాలిటీలో 5,132 ఇళ్లు ఉంటాయి. వీటికి ఆరువేలకుపైగా నల్లా కనెక్షన్‌లున్నాయి. పరిగిలో 18,541 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో కాగా ఆరు గ్రామాల విలీనంతో ఓటర్ల సంఖ్య పెరుగనుంది. కొత్తగా 6,650 మంది ఓటర్లు మునిసిపల్ పరిధిలోకి వచ్చారు. విలీన గ్రామాల జనాభా కలిపితే 40వేల వరకు ఉంటుంది. ఇప్పటి వరకు ఉన్న ఆరు వేల నల్లా కనెక్షన్లతో కొత్తగా 1,349 కనెక్షన్లు ఇస్తారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్‌కు తొమ్మిది నెలల్లో పనులు పూర్తి చేయాలని అధికారులు గడువు విధించారు. ఈ పనులు పూర్తయితే పట్టణానికి ఇక మంచి నీటి సమస్య శాశ్వతంగా తీరనుంది.



పట్టణంలో వేసేందుకు వివిధ ప్రాంతాల్లో డంప్ చేసిన పైపులు

రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): ఈ ఆర్థిక సంవత్సర ముగింపులోపు విద్యా, గృహ రుణాల లక్ష్యాలను పూర్తిచేయాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్, డీసీసీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో డీసీసీ, డీఎల్ ఆర్సీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. 2024-25ఆర్థిక సంవత్సరం ముగింపులోపు రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వార్షిక రుణ ప్రణాళిక కింద బ్యాంకుల పనితీరు,, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఎజెండా అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. 2025-26 సంవత్సరానికి నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్ క్రెడిట్ ప్లాన్ కరదీపికను జిల్లా అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు చురుకుగా రుణాలిచ్చి వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

జైపూర్ ఎన్ఐటీతో సెయింట్ పీటర్స్ ఒప్పందం

మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): 'ఏఐ ఫర్ సెక్యూరిటీ అండ్ సెక్యూరిటీ ఫర్ ఏఐ డిజిల్ ట్విన్' అనే అశంపై జైపూర్ ఎన్ఐటీతో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల ఒప్పదాన్ని కుదుర్చుకుంది. బుధవారం కళాశాల గ్యాలరీలో నిర్వహించిన కార్యక్రమంలో రెండు సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌లో చోటు చేసుకుంటున్న విప్లవాత్మక మార్పులపై డిజిటల్ ట్విన్ ద్వారా రెండు విద్యాసంస్థల ప్రతినిధులు పూర్తి అధ్యయనం చేసి తమ విద్యార్థులకు బోధిస్తారని ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ జైపూర్ ఎన్ఐటీ ప్రతినిధి డాక్టర్ బి.రమేష్‌బాబు, కళాశాల కార్యదర్శి టి.వి.రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీలత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ సరోజ రెడ్డి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అమజాన్‌షేక్, డాక్టర్ వెంకట్, పీఆర్వో రవిసుధాకర్ పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15శాతం కేటాయించాలి

తాండూరు, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యపై 15 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్రపతి అవార్డు గ్రహీత, బాలకార్మిక విమోచన వేదిక ప్రతినిధి ఎస్.జనార్దన్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యకు గతంలో బడ్జెట్ కేటాయింపుల్లో శ్రద్ధచూపక విద్యావ్యవస్థ సంక్షోభంలో ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో రెండేళ్లకు మౌలిక వసతుల కల్పనకు రూ.4వేల కోట్లు కేటాయించినా ఆ నిధులు ఖర్చుపై ప్రణాళికలు చేయలేదన్నారు. పాఠశాలల నిర్వహణ, భవనాల నిర్మాణం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, మొదలైన అంశాలకు సరిపడా నిధులు కేటాయించాలని సూచించారు.



కొడంగల్: ఉడిమేశ్వరంలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



పరిగి: శివాజీ శోభాయాత్రలో నాయకులు



తాండూరు: శివాజీ మహరాజ్ శోభాయాత్ర

ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి



తాండూరు రూరల్: మల్కాపూర్‌లో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు రూరల్, ఫిబ్రవరి 19, (ఆంధ్రజ్యోతి): ఛత్రపతి శివాజీని నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. శివాజీ మహరాజ్ 395వ జయంతిని పురస్కరించుకుని బుధవారం మల్కాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మాజీ సర్పంచ్ విజయలక్ష్మీ పండరి, బీఆర్‌ఎస్ నాయకులు రావులపల్లి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఉపాధ్యక్షుడు ఎస్.రవీందర్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, ఉత్తంచంద్, మురళీగౌడ్, రాజుగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.ఛత్రపతి శివాజీ యువజనసంఘం సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు.

తాండూరు: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా తాండూరులో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఊరేగించారు. పట్టణ వీధులన్ని కాషాయ జెండాలతో నింపారు. శాంత్ మహల్ చౌరస్తా నుంచి కాళికా మాత మందిరం నుంచి శివాజీ చౌక్ వరకు శివాజీ శోభాయాత్ర నిర్వహించారు. భజరంగదళ్, హిందూ ఉత్సవ సమితి, హిందూ వాహిని ఆధ్వర్యంలో పలు యువజన సంఘాలు ఉత్సాహంగా పాల్గొని ర్యాలీని చేపట్టారు. ర్యాలీలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ స్వప్న, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళికృష్ణ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, హబీబ్‌లాల, నర్సింహులు, బాల్‌రెడ్డి, రజనీకాంత్ పాల్గొన్నారు. అదేవిధంగా సీతారంపేటలో గొంద్లి సమాజం ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో వెంకట్, గొంద్లీ సమాజ్ పెద్దలు పాల్గొన్నారు.

యాలాల: మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్‌తోపాటు జుంటుపల్లి, అగ్గనూరు గ్రామాల్లో శివాజీ జయంతి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో భీమప్ప, వెంకటయ్య, మల్కయ్య పాల్గొన్నారు.

పెద్దేముల్: మంబాపూర్, పెద్దేముల్ తదితర గ్రామాల్లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దొడ్డసందీప్ కుమార్, నాడెపల్లి రాము, మారుతిచారి, గోపాల్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, నారాయణ, సంగెం వెంకట్ పాల్గొన్నారు.

మోమిన్‌పేట్: మండల కేంద్రంతో పాటు మేకవనంపల్లి, టేకులపల్లి, ఎన్కతల, అమ్రాదికుర్దు, చీమలదరి, మోరంగపల్లి తదితర గ్రామాల్లో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. యువజన సంఘాల సభ్యులు, హిందూ వాహిని సభ్యులు, శివాజీ యువసేన సభ్యులుశివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దౌల్తాబాద్: దేవరఫస్లాబాద్‌లో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి, వెంకట్రాములు, వెంకటయ్య, పకీరప్ప పాల్గొన్నారు. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కోట్ల హనుమంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో శివాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని సందర్భంగా మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ నుంచి శివాజీ మహారాజ్ శోభయాత్ర నిర్వహించారు. యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నవాబుపేట: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బుధవారం శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. నవాబుపేటలో యువజన సంఘాల సభ్యులు, నాయకులు, యువకులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.

కొడంగల్: యువత ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఉడిమేశ్వరంలో బుధవారం నూతన శివాజీ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, విగ్రహదాత విజయ్, నాయకులు ఉన్నారు.

పరిగి: ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం సాయంత్రం పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో శివాజీ చిత్రటపంతో పెద్దఎత్తున శోభాయత్ర నిర్వహించారు. పట్టణంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆలయం నుంచి ప్రారంభమైన శోభయాత్ర బాహర్‌పేట్, హనుమాన్‌మందిర్, మున్నూరువాడ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు మీదుగా భారీ ఊరేగింపు నిర్వహించారు. ఏబీవీపీ, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు శివాజీ ప్రతిమ కలిగిన కాషాయ జెండాలతో కనువిందు చేశారు. ఈ శోభాయాత్రలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ అశోక్ పాల్గొన్నారు.

కులకచర్ల: ముజాహిద్‌పూర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్నారు.

పూడూరు: మండలంలోని కంకల్ గ్రామంలో బుధవారం శివాజీ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువజన నాయకులు కంకల్ రవీందర్, నర్సింహులు, వీరేష్, రమేష్, అశోక్, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

కోట్‌పల్లి: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని బార్వాద్, మోత్కుపల్లి, ఎన్నారం, తదితర గ్రామాల్లో శివాజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో..



మేడ్చల్ టౌన్: మునీరాబాద్‌లో శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

మేడ్చల్ టౌన్: శివాజీ జయంతి వేడుకలను మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మునీరాబాద్ ఓఆర్‌ఆర్ సర్వీసు రోడ్డు చౌరస్తా వద్దగల శివాజీ విగ్రహానికి రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్, నియోజకవర్గం కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, జిల్లా నాయకుడు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మేడ్చల్‌లోని కేఎల్‌ఆర్ వెంచర్‌లోని శివాజీ విగ్రహానికి పట్టణ అధ్యక్షురాలు శైలజ, జాకట ప్రేమ్‌దాస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మూడుచింతలపల్లి: జగ్గంగూడలో గురువారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంగూడ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి గ్రామ పరిధిలో ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యుడు సాయిబాబు, నాయకులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: ఛత్రపతి శివాజీ 395వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా ఎస్ఎస్‌యూఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్ శివాజీ చిత్రపటంకు క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తరుణ్‌నాయక్, కమల్, ప్రసాద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: ఛత్రపతి మహారాజ్ 395వ జయంతి సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని అవుషాపూర్, అంకుశాపూర్, మర్రిపల్లిగూడ, ఏదులాబాద్, ఘనాపూర్, పోచారం మున్సిపాలిటీలోని కాచవానిసింగారం, ప్రతాప్ సింగారం, కొర్రెముల, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఏదులాబాద్‌లో యువకులు గోదా సమేత శ్రీమన్నారు రంగనాయకస్వామి దేవాలయం నుంచి చౌరస్తా మీదుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.



ఘట్‌కేసర్: ఛత్రపతి శివాజీకి నివాళులర్పిస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

క్రైం కార్నర్

వేర్వేరు చోట్ల ముగ్గురి ఆత్మహత్య

పూడూరు/బషీరాబాద్/పరిగి, ఫిబ్రవరి 19, (ఆంధ్రజ్యోతి): వేర్వేరు చోట్ల వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలు పూడూరు, బషీరాబాద్, పరిగి పరిధిలో చోటుచేసుకున్నాయి. పూడూరులో వేపచెట్టుకు ఉరేసుకుని ఓ దినసరి కూలీ ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే బిహార్‌కు చెందిన ఛోటు మంజీ(43) మండల పరిధిలోని స్టీల్ ఫ్యాక్టరీలో దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. అయితే బుధవారం ఊరికి వెళతానని తోటి కూలీలతో చెప్పి బయల్దేరాడు. అక్కడి నుంచి నడుచుకుంటూ పెద్దఉమ్మెంతల్ మీదుగా వెళుతున్నాడు. అదే మార్గంలో ఓ పొలంలోని వేప చెట్టుకు టవల్‌తో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆధార్ కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా బషీరాబాద్ మండలం నీళ్లపల్లి గ్రామంలో ఇంట్లోని పైకప్పు దూలానికి ఉరేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఎస్‌ఐ పి.శంకర్ తెలపిన వివరాలిలా ఉన్నాయి. నీళ్లపల్లికి చెందిన సాగర్(25) మేస్త్రీ పని చేసుకుంటూ తల్లితో కలిసి ఉంటున్నాడు. తన తల్లి నర్సమ్మ, పెద్దకూతురు, కుమారుడు తాండూరు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతండగా చూసేందుకు వెళ్లింది. ఈ క్రమంలో ఇంటి వద్ద ఉన్న సాగర్ ఇంటి దూలానికి ఉరేసుకున్నాడు. రెండు రోజులుగా ఇంటి తలుపులు తెరవకపోవడంతో అనుమానం వచ్చి సమీపంలోని బంధువు మంగళవారం రాత్రి ఇంటి పైకప్పు తొలగించి చూడగా ఉరేసుకుని కనిపించాడు. ఈ విషయాన్ని తాండూరులోని తల్లికి చేరవేశాడు. గ్రామానికి చేరుకున్న తల్లి తన కొడుకు కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతుండేవాడని ఆ బాధతోనే ఉరేసుకుని చనిపోయి ఉంటాడని పోలీసుల విచారణలో వెల్లడించింది. అయితే ప్రేమ వ్యవహారమే ఆత్మహత్యకు కారణం అయి ఉండవచ్చని స్థానికంగా గుసగుసలు వినిపించాయి. మృతుడి తల్లి ఎవరిపై అనుమానం లేదని ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెల్లడించారు. అదేవిధంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా పరిగిలోని నజీరాబాద్ తండాలో ఓ గిరిజన మహిళ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన కె.భారతి(50), లాల్యా దపంతులకు ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. భారతి ఇంటిపై బ్యాంకులో రుణం ఉంది. వ్యవసాయంలో పంటల సాగుకు బోర్లు వేసింది. ఇంటిలోన్‌తోపాటు, బయట అప్పులు ఎక్కువయ్యాయి. భారతి అప్పుల విషయమై తరచూ మనోవేదన చెందుతుండేదని కుటుంబసభ్యులు చెబుతున్నారు. మంగళవారం సాయంత్రం పరిగికి వెళ్తున్నట్లు చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. బుధవారం ఉదయం నజీరాబాద్ తండా శివారులోని విద్యుత్ టవర్‌కు ఉరేసుకుంది. గమనించిన స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. భారత కొడుకు కె.రాఘవేందర్ వచ్చి చూడగా అప్పటికే మృతిచెందింది. మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సంతోష్ తెలిపారు.

ఆర్టీసీ బస్సుకింద పడి బాలుడి మృతి



శ్రీరామ్(ఫైల్)

బషీరాబాద్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సుకింద పడి ఓ చిన్నారి బాలుడు దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన బషీరాబాద్ టాకీ తండాలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. టాకీతండాకు చెందిన రథోడ్ వెంకటేష్ కుమారుడు శ్రీరామ్(7) స్థానిక పాఠశాలలో రెండోతరగతి చదువుతున్నాడు. బుధవారం ఇంట్లోంచి రోడ్డుపైకి రాగా తాండూరు డిపో నుంచి క్యాద్గీరా వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తూ బాలుడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడికి తీవ్రగాయాలై బస్సు కింద కొట్టుమిట్టాడుతుండగా స్థానికులు తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే బాలుడు చనిపోయినట్లు అక్కడి వైద్యులు ధ్రువీకరించారు. కాగా బాలుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పి.శంకర్ తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి..

కీసర రూరల్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన బుధవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామానికి చెందిన లక్ష్మణ్(36) నాగారం మున్సిపాలిటీ ఆర్‌ఎల్‌నగర్‌లో నివాసముంటున్నాడు. మూడు సంవత్సరాలుగా నాగారం సబ్‌స్టేషన్ పరిధిలో దినసరి కూలీగా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. విధుల్లో భాగంగా స్థానికంగా లైన్ల మరమ్మతు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో అతడు విద్యుత్ స్తంభం పైనుండి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఒక పాప, ఇద్దరు కుమారులు ఉన్నారు.

బావపై కత్తులతో దాడి

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): ఆస్తితగాదాలతో బావపై బామ్మర్ది, అతడి అనుచరులు కత్తులతో దాడి చేశారు. ఈ ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసుస్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. సీఐ రాజువర్మ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాకత్‌పూర్‌కు చెందిన సయ్యద్‌అలీ తన భార్య రుక్సానాతో పాటు కుటుంబసభ్యులతో కలిసి రాంపల్లిలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో నివాసముంటున్నారు. యాకత్‌పూరలో 100గజాల స్థలంలో గొడవ జరుగుతూ ఉండేవి. కాగా బుధవారం రాత్రి అలీ బామ్మర్ది జాఫర్ మరో ముగ్గురు స్నేహితులతో కలిసి వచ్చి వందగజాల స్థలం విషయమై గొడవకు దిగి కత్తులతో దాడిచేశాడు. అలీ కడుపులో నాలుగు కత్తిపోట్లు పొడిచి చేతిపై దాడిచేసి పారిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన అలీని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కంపచెట్లతో వాహనదారులకు గాయాలు

బషీరాబాద్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): బషీరాబాద్ నుంచి మైల్వార్ వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎదురెదురుగా వచ్చే వాహనాలకు సైడ్ ఇచ్చే క్రమంలో కంపచెట్లు తగిలి గాయాలబారిన పడాల్సి వస్తుందని ఆయా గ్రామాల ప్రయాణికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల రోడ్డు మరమ్మతుకు గురవడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని వాహనాదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

వ్యాధుల కట్టడే లక్ష్యం

(5వ పేజీ తరువాయి)

ఉంది? ఏ మందులు ఇచ్చారనేది ప్రత్యేకంగా జారీ చేసిన ట్రీట్‌మెంట్ కార్డులో నమోదు చేస్తున్నారు.

40 రోజుల పాటు వైద్య పరీక్షలు

అసంక్రమిక వ్యాధులైన హైబీపీ, డయాబెటిక్, క్యాన్సర్ వంటివి ఒకసారి సోకితే నియంత్రణ తప్ప పూర్తిగా నివారణ లేదనేది అందరికీ తెలిసిందే. ఈ వ్యాధులను వైద్య పరీక్షల ద్వారా గుర్తించి ప్రారంభ దశలోనే నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం 2018లో ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా ఎన్‌సీడీ కార్యక్రమం అమల్లోకి తీసుకువచ్చింది. హైబీపీ, డయాబెటిక్ లక్షణాలతో బాధపడే వారిని ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి అవసరమైన వైద్య సహాయం అందించి కట్టడి చేయాలనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా విడతల వారీగా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి బాధితులుగా గుర్తించిన వారికి మందులు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. దీంట్లో భాగంగానే మరోసారి జిల్లాలో 40 రోజుల పాటు ఎన్‌సీడీ స్క్రీనింగ్ నిర్వహించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. మార్చి నెలాఖరులోగా జిల్లాలో 30 ఏళ్లు పైబడిన వారందరికీ హైబీపీ, డయాబెటిక్‌తో పాటు ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ వంటి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నారు.

వ్యాధలపై అవగాహన

నిర్దేశించిన గడువులోగా జిల్లాలో 30 ఏళ్లకు పైబడిన వారందరికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వ్యాధులపై అవగాహన కల్పించి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షల నిర్వహణకు అవసరమయ్యే బీపీ పరికరాలు, గ్లూకో మీటర్లు, స్ట్రిప్స్ వంటివి అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మర్పల్లి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పలాలు అందుతాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేశ్ అన్నారు. కోటమర్పల్లిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేశ్, సురేశ్, మల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మహేందర్, నర్సింహారెడ్డి, మొగులయ్య పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్‌కు సన్మానం

మోమిన్‌పేట్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లిన జగన్‌యాదవ్‌ను బుధవారం తహసీల్దార్ మనోహరచక్రవర్తి, డిప్యూటీ తహసీల్దార్ సురేశ్, ఆర్‌ఐలు గోవర్ధన్, సరిత, సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్‌లు మహేష్, అలవేలు, మౌనిక, సునీత, రాఘవేందర్, రాజు, వంశీ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు నాణ్యంగా చేపట్టాలి

తాండూరు రూరల్, ఫిబ్రవరి 19, (ఆంధ్రజ్యోతి): తాండూరు-చించొళి రోడ్డు మార్గంలోని సిరిగిరిపేట్ బస్టాప్ నుంచి గ్రామం వరకు చేపట్టే రోడ్డు పనులు నాణ్యంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి అన్నారు. రోడ్డు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. అక్కడే ఉన్న డీఈ నాగభూషణంతో మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత లోపించరాదన్నారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ రవిగౌడ్, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

'కిక్'తో ట్రాఫిక్ ఇక్కట్లు!

(5వ పేజీ తరువాయి)

నడవలేని స్థితికి చేరుకుంటున్నారు. కొందరు వైన్ షాపుల ముందే పడి పోతున్నారు. మరికొందరు జాతీయ రహదారి పరిసరాల్లో సోయిలేకుండా నిద్రపోతున్నారు. ఇంకొందరు మద్యం కిక్కు ఎక్కువైతే బట్టలు విప్పి మరీ రోడ్డుపై డాన్స్ చేస్తూ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో మందుబాబులను తప్పించే క్రమంలో పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధానంగా మేడ్చల్ ఆర్టీసీ డిపో నుంచి ఐటీఐ వరకు జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న వైన్‌షాపల వద్ద మందుబాబుల బెడద తట్టుకోలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు.

ట్రాఫిక్ పోలీసుల ప్రేక్షక పాత్ర!

రహదారిపై మందుబాబుల హల్‌చల్ చేస్తున్నా ట్రాఫిక్ పోలీసులు సైతం వారి వద్దకు వెళ్లడానికి భయపడుతున్నారు. నిత్యం వాహనాలతో కిక్కిరిసిపోయే జాతీయ రహదారిపై విధులు నిర్వహించే పోలీసులకు తాగుబోతుల వ్యవహారం తలనొప్పిగా మారింది. నిత్యం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలంటూ ప్రచారం చేసే ట్రాఫిక్ పోలీసులు మందుబాబుల పట్ల చర్యలు తీసుకోలేక పోతున్నారు. ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నా ట్రాఫిక్ పోలీసులు.. రోడ్డుకు ఆనుకొని ఉన్న వైన్‌షాపులు, సిట్టింగ్ రూముల పట్ల చర్యలు తీసుకోకపోవటం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని రహదారిపై మందుబాబుల హల్‌చల్ కారణంగా కొన్ని సందర్భాల్లో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచి పోతున్నాయి. మందు తాగి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటాం తప్ప.. తప్పతాగి రోడ్డుపైకి వస్తే ఏమీ చేయలేమంటూ పోలీసులు చేతులెత్తేయటంతో మందుబాబుల ఇష్టారీతన హల్‌చల్ చేసే పరిస్థితి నెలకొంది.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు



భూమి పూజ చేస్తున్న ఆలయ చైర్మన్ మైపాల్‌రెడ్డి

కులకచర్ల, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): పాంబండ ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ చైర్మన్ మైపాల్‌రెడ్డి అన్నారు. పాంబండపై ఉపాధిహామీ నిధులతో మరుగుదొడ్ల నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. శివరాత్రి ఉత్సవాలకు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్. ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, దేవాలయ ఈవో బాలనర్సయ్య, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

మైల్వార్ రోడ్డుకు మహర్దశ

బషీరాబాద్, ఫిబ్రవరి 19:ఆంధ్రజ్యోతి): గ్రామాలాభివృద్ధికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్ జి.మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మైల్వార్ గ్రామంలో రూ.12లక్షల ఉపాధిహామీ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ వై.వెంకటేష్, ఏఎంసీ డైరెక్టర్లు వనమాల, మునీర్, నాయకులు బిచ్చిరెడ్డి, శంకర్‌రెడ్డి, శేఖపయ్య పాల్గొన్నారు.

శ్రీశైలానికి పాదయాత్ర

చౌడాపూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): విఠలాపూర్ నుంచి శివస్వాములు బుధవారం శ్రీశైలానికి పాదయాత్రగా బయల్దేరారు. శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గురుస్వామి కమ్మరి భూపాల్ చారి ఆధ్వర్యంలో శివస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడులతో పాదయాత్రగా శ్రీశైలానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

చౌడాపూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని చౌడాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం రూ.5లక్షలతో మండలంలోని అడవివెంకటాపూర్ గ్రామంలో సీసీరోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు.

పేదలకు అండగా ప్రభుత్వం

కులకచర్ల, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి అన్నారు. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి వెంకటయ్యకు బుధవారం రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు, గోపాల్‌నాయక్, జంగయ్య, వెంకటయ్యగౌడ్, హరినాథ్‌రెడ్డి, చిన్నయ్య పాల్గొన్నారు.

రైల్వే వంతెన పనులు పూర్తి చేయించాలి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ రైల్వేవంతెన నిర్మాణపనులు త్వరితగతిన పూర్తి చేయించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం రాష్ట్ర ఐటీ శాఖమంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతి పత్రం అందజేశారు. నగరంలోని మంత్రి నివాసంలో కలిసి సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని, నాయకులు మల్లేష్, జంగయ్య, సంజీవరెడ్డి, రాజు పాల్గొన్నారు.

ధర్మ పరిరక్షణకు బీజేపీ కృషి



ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

వికారాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికత, సనాతన ధర్మ పరిరక్షణకు బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని బీజేపీ పార్లమెంటరీ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కుంభమేళాలో బుధవారం ఆయన కుటుంబ సమేతంగా ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానం ఆచరించారు.

నిధుల మంజూరుపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌బీ.గుల్షన్

కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కొడంగల్‌లో శిథిలావస్థలో ఉన్న షాదీఖానా నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూర్ చేయడం హర్షణీయమని ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఎండీ.సర్తాజ్ హుసేన్, షేక్ రుమాన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అజహర్, ఎండీ.షానవాజ్‌హుసేన్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను కలిసిన మెట్లి ఆశన్న



పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆశన్న

యాలాల, ఫిబ్రవరి 19, (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగను ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు మెట్లి ఆశన్న యువ నాయకులు గిరిజాపూర్ వెంకట్, గోరేపల్లి శ్రీనివాస్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో బుధవారం కలిసి మందకృష్ణను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. వారి వెంట నాయకులు తదితరులు ఉన్నారు.